బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

గ్రీవెన్స్ లో కలెక్టర్ కి ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పించాలని గ్రీవెన్స్‌లో సోమవారం కలెక్టర్ సూర్యకుమారికి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ఎస్.సునీల్, ఎన్.నాగభూషణం మాట్లడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా అంతటా సర్వే లో భాగంగా చాలా హాస్టల్ కు సొంత భవనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు .సొంత భవనాలు ఉన్నా కనీస మౌలిక సదుపాయాల లేక చాలా ఇబ్బందులకు పడుతు న్నారన్నారు. అలాగే చలికాలంలో విద్యార్థులు దుప్పట్లు, రగ్గులు లేక అనారోగ్యం బారిన పడుతున్నారు వారికి వారం రోజుల కి ఒక్కసారి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వాళ్ళ ఆరోగ్యం కాపాడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్ ఛార్జీలు, మెస్ బిల్లులు విడుదల చేయాలి లేనిపక్షంలో విద్యార్థులతో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతాం అని దానికి ప్రభుత్వ మే బాధ్యత వహిం చాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎస్.సత్యన్నారాయణ, బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుధూద్ కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జామి మండలంలో ఉన్న అలమండ గ్రామంలో ఉన్న హుధూద్ కాలనీ ప్రజల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యం వద్ద సిపిఐ ఎస్ కోట నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ అలమండ గ్రామంలో 2014 హుదూద్ తుఫాను కారణం గా నష్టపోయిన వారిని గుర్తించి అప్పటి ప్రభుత్వం 160 మందిని లబ్ధిదారులుగా గుర్తించిందన్నారు. అయితే ప్రస్తుతం ఆ కాలనీలో మౌలిక వస్తువులు లేక ప్రజలంతా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. గతంలో ఇళ్లకు కరెంటు మీటర్లకు డబ్బు చెల్లించినప్పటికీ మరలా కొత్త మీటర్లకు దరఖాస్తు చేసుకోమని అధికారులు చెప్పడం అన్యాయ మన్నారు. గతంలో ఇదే విషయంపై అధికారులకు తెలిపినప్పటికీ

పట్టించుకోలేదన్నారు. అనంతరం సిపిఐ ఎస్.కోట నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు మాట్లాడుతూ హుదూద్ తుఫాను కారణంగా నష్టపోయిన కాలనీకి న్యాయం చేయాలన్నారు. వెంటనే కాలనీలో మౌలిక వస్తువులు కల్పించి ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ కృష్ణ, సనపతి సరోజినీ, కనకరాజు ,ఎం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ స్పందనకు 175 వినతులు

కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందన కు ప్రజల నుండి 175 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 27 డి.ఆర్.డి.ఏ కు 08, అందగా అత్యధికంగా రెవిన్యూ కు సంబంధించి 120వినతులు, మాన్యువల్ గా 20 అందాయి. ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. ఈ వినతులను జిల్లా కలెక్టరు ఎ. సూర్య కుమారి, జె.సి మయూర్ అశోక్, ఉప కలెక్టర్లు సుదర్శన దొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు. రీ ఓపెన్ విన తుల పై ఆయా సాక్షల అధి కారులు ప్రత్యేక దృష్టి పెట్టి అర్ధవంతమైన సమాధా నాలను, ఫోటో ప్రూఫ్ తో అప్లోడ్ చేయాలని కలెక్టర్

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సూర్యకుమారి

ఆపదమిత్రను సార్థకం చేయండి

జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: అనుకోని ఆపదలు తలెత్తేవేళ ప్రజలకు అండగా నిలిచేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ నరెడ్డి ఆపద మిత్రను ఏర్పాటు చేస్తున్నారని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీని వాసరావు అన్నారు. ప్రకృతి విపత్తులు, వైపరీత్యాలు, ఇతర ప్రమాదాలు సంభించే సమయంలో, ఆపదమిత్రలు ప్రజలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఆపద మిత్రలకు 12 రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక యూత్ హాస్టల్‌లో సోమవారం జెడ్‌పి ఛైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆపద సమయాల్లో తగిన చర్యలను చేపట్టడమే కాకుండా, ప్రజల్లో ధైర్యాన్ని, స్థైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం ఆపద మిత్రలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ఆపదలో ఆదుకొనేవారిని భగవంతుని సమానంగా ప్రజలు భావిస్తారని అన్నారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్దిశాఖ సహాయ కమిషనర్ ఎస్.కృష్ణమోహన్, జెడ్‌పి డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామ వలంటీర్లు, ఆశా కార్యకర్తలు, హెూమ్ గార్డులు, నెహ్రూ యువకేంద్రం వలంటీర్లను ఆపదమిత్రలుగా ఎంపిక జరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, జామి ఎంపిపి రవికుమార్, ఆపదమిత్రలు పాల్గొన్నారు.

శ్రీగాయత్రీ తపస్వి శంబల నగరిలో వెలిగిన అఖండజ్యోతి

- జ్యోతిని వెలిగించిన మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలో ఆధ్యాత్మిక ప్రాంతంగా ప్రసిద్ధి గాంచిన శ్రీగాయత్రీ తపస్వి శంబల నగరి ఆశ్రమం ఆవరణలో వేలాది మంది భక్తుల సమక్షంలో 300కేజీల ఆవునెయ్యి, 300 మీటర్ల దీపపు ఒత్తుతో ప్రత్యేకంగా తయారు చేసిన అఖండజ్యోతిని ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సమక్షంలో సోమవారం రాత్రి ప్రజ్వలన చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు చేసిన గాయత్రీ నినాదాలతో శంబల నగరి ఆశ్రమ ప్రాంగణం మార్మోగింది. ఈ అఖండజ్యోతి వేడుకను తిలకించేందుకు విజయనగరం, విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కరించనిచో ప్రత్యక్ష పోరాటం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరిక

విశాలాంధ్ర-గుర్ల: గ్రామీణ ప్రాంతాల్లో చెత్తాచెదారం, కాలువలు తీసే పారిశుద్ధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం గుర్ల మండలంలో ఏ.పి గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ జిల్లా కన్వీనర్ పురం అప్పారావు నేతృత్వంలో గుర్ల ఎమ్.పి.డి.ఓ కార్యాలయం ముందు నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ ఏఐటీయూసీ జిల్లా సమితి తరపున మీ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. మీ పోరాటం విజయవంతం కావాలని కాంక్షిస్తున్నామన్నారు. భవిష్యత్తులో జిల్లాలో మొత్తం అన్ని గ్రామాల్లో ఉన్న గ్రీన్ అంబాసిడర్ వర్కర్లని కదిలించి పెద్ద ఎత్తున పోరాటాలకి, అవసరమైతే సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న కార్మికులకు మీరు అసెంబ్లీలో చెప్పిన ప్రకారం 18 వేలు వేతనం పెంచకపోతే ప్రత్యక్ష పోరాటం తప్ప దని హెచ్చరించారు. 2 ఏళ్ళుగా పెండింగులో ఉన్న జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి మౌళిక సదుపాయాలు కూడా కల్పించ లేకపోవడం దారుణమన్నారు. కరోనలాంటి విపత్కర పరిస్థితు ల్లో కూడా ప్రాణాలకు తెగించి పనులు చేశారన్నారు. పి.ఎఫ్, ఐ. ఎస్.ఐ సదుపాయాలు లేక రోగాలు వస్తే బాగుచేయించుకునే అవకాశాలు కూడా లేవన్నారు. ఇప్పటి కైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే దశాలవారి పోరాటాలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా గుర్ల మండల అధ్యక్షుడు దాసరి పూడయ్యా, ప్రధాన కార్యదర్శి బొత్స పోలిరాజు, ఉపాధ్యక్షుడు గంగరాజు, సహాయ కార్యదర్శి అచ్చప్పడు, కోశాధికారి సీతారాం, మెంబర్లు బంగారిఅప్పలరాజు, నాగరాజు, వద్దాది రమణ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని గ్రీన్ అంబాసిడర్ల వినతి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

జామి: ప్రభుత్వం తమకు ఇచ్చే వేతనాలను సక్రమంగా నెలవారి ఇవ్వాలని అలాగే వేతనాలను పెంచాలని కోరుతూ గ్రీన్ అంబా సిడర్ లు సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన జామి లో సచివాలయ కార్యదర్శి మూర్తికి తమ వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్ల యూనియన్ నాయకులు రాము, సన్యాసప్పుడు, బాబులు తదితరులు మాట్లాడుతూ తమ వేతనాలను 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి ఇవ్వాలని కోరారు. ఆరు నెలలుగా తమ వేతనాలు బకాయిలు ఉన్న పట్టించుకోకపోవడం దారుణం అన్నారు .పారిశుధ్య కార్మికులు గా ఉన్న మాకు తగిన సౌకర్యాలను కల్పించడం లేదని, కనీసం యూనిఫామ్ కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు? వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని వీరంతా డిమాండ్ చేశారు.

63 మంది గర్భిణీలకు సాయి ప్రేమామృతం పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ : శ్రీ సత్యసాయి భజన మండలి జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని జోన్ -3 బానాది శ్రీ సత్యసాయి భజన మండలి వారు మండల కేంద్రం వేపాడలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 63మంది గర్భిణీ స్త్రీలకు సాయి ప్రేమామృతం అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. ఆస్పత్రి వైద్యాధికారిని డాక్టర్ ధరణి, ఆస్పత్రి సిబ్బంది సేవకు సహకరించారు.ఈ సేవా కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, పురుష సాయి సేవకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో భూములు లాక్కోవడం తగదు!

ఆందోళనలో రైతన్నలు

విశాలాంధ్ర-భోగాపురం: అభివృద్ధి పేరుతో మా భూములు మొత్తం లాక్కొం టున్నా రని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎయిర్‌పోర్టు అప్రోచ్ రోడ్ లో భూములు కోల్పోయిన రైతులతో ఆర్డీవో సూర్యకళ భోగాపురం మండల పరిషత్ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. ఎయిర్‌పోర్టు అప్రోచ్ రోడ్లో భూములు కోల్పోయిన రైతులకు గూడపువలస రూ.57 లక్షలు, కంచెరు గ్రామానికి రూ.52 లక్షలు, సవరవిల్లి గ్రామానికి రూ.59 లక్షలు చొప్పున పరిహారం చెల్లిస్తామని రైతుల త్వరగా భూములను అప్పగించాలని కోరారు. దీనిపై తీవ్రంగా స్పందించిన రైతులు ఎయిర్‌పోర్టులో కొన్ని భూములు పోగొట్టుకున్నామని అప్రోచ్ రోడ్డుకు మళ్ళీ భూములు తీసుకుంటున్నారని ఆవేదన చెందుతూ ఎయిర్‌పోర్టు భూములకు గూడపు వలసకు రూ.85లక్షలు, కంచేరు గ్రామానికి రూ.80 లక్షలు, సవరవెల్లి గ్రామానికి రూ.90 లక్షలు చెల్లించాలని అదేవిధంగా అప్రోచ్ రోడ్డు భూములకు గతంలో గత జేసీ, ఆర్డీఓ లు హామీ ఇచ్చిన విధంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎయిర్‌పోర్టుకి, అప్రోచ్ రోడ్డుకి మా భూములు బలవంతంగా తీసుకున్నారని, మరలా కోస్టల్ కారిడార్ నుంచి జాతీయ రహదారికి అను సంధానించే రోడ్డుకు తమను సంప్రదించకుండానే హైవే అథారిటీ వారు భూములు సర్వే చేస్తున్నారని ఆ ఉన్న కాస్త భూమి కూడా కోస్టల్ కారిడార్ రోడ్డుకు తీసుకుంటే మేము ఎక్కడికి పోవాలని ఆక్రోశం వ్యక్తం చేశారు.అధికారులు మారుతున్న ప్రతీసారి క్రొత్త రోడ్డు ప్రతిపాదన చేసి భూములు లాక్కొంటున్నారన్నారు. కోస్టల్ కారిడార్ రోడ్డుతో మాకు సంబంధం లేదని ఆర్డీవో తెలిపారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు మేలు చేకూర్చే విధంగా రోడ్ మ్యాప్ లు తయారవుతున్నాయని ఇప్పటి వరకు తీసుకున్న భూముల్లో రియల్ ఎస్టేట్ సంస్థల భూములు పోలేదని, రైతులను ముంచి రియల్ ఎస్టేట్ దారులకు ఈ ప్రభుత్వం కొమ్ము కాస్తుందన్నారు. కోస్టల్ కారిడార్ కు ఉన్న రోడ్డుని వెడల్పు చేసుకోవాలని మాకున్న కాస్త భూములు భూములు జోలికొస్తే ఊరుకునేది లేదన్నారు.కోస్టల్ కారిడార్ రోడ్డుతో మాకు సంబంధం లేదని ఆర్డీవో తెలిపారు. ఎయిర్పోర్ట్ అప్రోచ్ రోడ్డు అప్పగింతకు మూడు నెలలు సమయం ఇచ్చామని ఇక సమయం ఇవ్వలేమని ఆర్డిఓ అనగా అయితే మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం కొందరు రైతులను తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించి ఆర్డీఓ సూర్యకళ, తహసీల్దార్ కొరడా శ్రీనివాసరావు రహస్యంగా చర్చించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన బాధితులందరికీ తక్షణమే డిపాజిట్లు చెల్లించి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ రాజారావుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టిన వెంటనే అగ్రిగోల్డ్ సంస్థలో డిపా జిట్లు చేసిన బాధితులందరికీ ఆరు నెలల్లో పూర్తి న్యాయంచేస్తామని ఇచ్చిన హామీని అమలులో జాప్యం జరుగుతుందన్నారు. రూ.20వేలు పైన డిపాజిట్ చేసిన ఖాతాదారులందరికి పూర్తి స్థాయిలో డిపాజిట్లు చెల్లించి తక్షణమే న్యాయం చేయాలని, చెక్కులు బౌన్స్ అయిన బాధి తులందరికీ, బాండ్లు రసీదులు పోగొట్టుకున్న వారికి బాండ్ల స్థానంలో కంపెనీ ఇచ్చిన పే ఆర్డర్లో, సెటిల్మెంట్ ఓచర్లు తదితర సమస్యలను పరిశీలించి డబ్బు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం జూలై 29న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చీఫ్ సెక్రటరీ చైర్మన్, సిఐడి చీఫ్ కన్వీనర్ గా ఉన్నతాధి కారులతో నియమించిన కాంపి టేటివ్ అథారిటీ కమిటీని సత్వరమే సమావేశపరిచి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రూ.20వేలు లోపు బాధి తులకు పలు కారణాలతో మిగిలిపోయిన పేద డిపా జిట్లు సొమ్ము చెల్లింపులు జరిగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, ఒక పేరున ఒకటి మించి బాండ్లు ఉన్నప్పటికీ డబ్బు చెల్లించి న్యాయంచేయాలని కోరారు. కస్టమర్లు ఒత్తిడికి తల తాకట్టు పెట్టి కస్టమర్లకు అగ్రిగోల్డ్ ఏజెంట్లు చెల్లించిన డిపాజిట్లకు అకౌంట్లో తాలూకా డబ్బును నేరుగా ఆయా అకౌంట్లో ఏజెంట్లకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. ఆత్మహత్యలకు, ఆ సహజ మరణాలకు గురైన అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబా లకు రూ.10 లక్షలు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, పోల ఈశ్వర్ నారాయణ, వై యశోదమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

19 నుండి ఎన్ఎఫ్ఎస్ఏ కార్డుదారులకు బియ్యం : జేసీ ఆనంద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద రేషన్ కార్డులు కలిగిన వారికి నవంబరు 19 నుండి 28 వరకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీచేశారు. జిల్లాలో అన్ని మండలాల్లో ఉన్న ఎన్ఎఫ్ఎస్ఏ కార్డుదారులు అందరికీ ప్రధానమంత్రి కళ్యాణ్ అన్న యోజన (పిఎంజికెఏవై) కింద కేంద్ర ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తుందని ఆయన చెప్పారు. ఒక్కొక్క లబ్దిదారునికి ఐదు కిలోల చొప్పున నవంబరు 19 నుండి 28 వరకు చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ జరుగుతుందని వివరించారు. సందే హాలు ఉంటే జిల్లా పౌర సరఫరాల అధికారి లేదా సంబంధిత తహశీల్దార్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

చినభోగిలి గ్రామంలో డ్రోన్లుతో భూసర్వే

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినభోగిలి గ్రామంలో సోమవారంనాడు జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా డ్రోన్లుతో భూసర్వే నిర్వహించారు. డ్రోన్లు ఎగురవేసి భూమిని, హద్దులను పరిశీలించారు. గ్రామాల్లో భూసమస్యల పరిష్కారం కోసం ఈసర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తహశీల్దార్ ఎన్వీ రమణ చెప్పారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కురమాన శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ రమేష్, గ్రామపెద్దలు, రెవెన్యూ, సర్వే అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంతర పంటలు లాభదాయకం

ఎన్‌పిఎం జిల్లా మేనేజర్ షన్ముఖరావ్

విశాలాంధ్ర-కురుపాం : అంతరపంటలు అత్యంత లాభదాయకం అని పార్వతీ పురం మన్యం జిల్లా సేంద్రీయ వ్యవసాయ మేనేజర్ షన్ముఖరావ్ అన్నారు. సోమవారం మండలంలోని సీడీమాను గూడ, సంధిగూడ, భారతింగి గిరిజన గ్రామాల్లో జిల్లా వ్యవసా య శాఖ మేనేజర్ షణ్ముఖరావు పంటలు పరిశీలించారు.. ఈ సందర్భంగా గిరిజన రైతుల సాగు చేస్తున్నటువంట ప్రకృతి వ్యవసాయం క్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఐదు నుంచి పది రకాల విత్తనాలతో ప్రకృతి వ్యవసాయం గిరిజన గ్రామాల్లో గిరిజన రైతులు పండించేలా అవగాహన కల్పించి ఒక గ్రామంలో ఒకే రకమైన విత్తన పద్ధతిని అలవాటు చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె. భూషణరావు , తిరుపతిరావు భాస్కరరావు, ధనంజయ , రైతులు పాల్గొన్నారు.

ఎమ్మార్ నగరంలో ప్రతి సోమవారం అన్నదానం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని ఎమ్మార్ నగరంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రీ రమ సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వా హకులు వంగ పండు త్రినాధ నాయుడు తెలిపారు.ఈ మేరకు సోమవారం శ్రీ రమా సత్యనారాయణ దేవాలయం వద్ద ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కలెక్టరేట్ స్పందన కు 90 దరఖాస్తులు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటీడీఏ పీఓ పి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. 90 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి. పాచిపెంట మండలం పద్మాపురం పంచాయతీ మాలమామిడి గ్రామానికి చెందిన గిరిజనులు తమ గ్రామంలో ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం వలన మోసూరు గ్రామానికి వలస రావడం జరిగిందని, రేషన్ కార్డులు మోసూరు గ్రామ పంచాయితీ ఇందిరమ్మవలస చిరునామాగా మార్చి మోసూరు డిపోకు రేషన్ ఇప్పించాలని, జియ్యమ్మవలస మండలం పనుగులగూడ గ్రామానికి చెందిన ఎం.రామారావు గడిసింగుపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 189 ప్రభుత్వ భూమిని సర్వే చేసి గిరిజనులకు పట్టాలు ఇప్పించాలని మక్కువ మండలం పనసబద్ర గ్రామానికి చెందిన కే.పార్వతి ఆర్జీ సమర్పిస్తూ పట్ట నెంబర్ 275 రీ సర్వేలో నా భూమిని చేర్చినట్లు కనిపించడం లేదని పేరు రీ సర్వేలో చేర్చాలని కోరారు. కొమరాడ మండలం లాబేసు గ్రామానికి చెందిన బి.మోహన్ రావు ఆరోగ్యశ్రీ కార్డు మంజూరు చేయాలనిమక్కువ మండలం కోయ్యనపేట గ్రామానికి చెందిన కె.లక్ష్మణమ్మ నా భర్త మరణించారని వితంతు పింఛను ఇప్పించాలని కోరారు. సీతానగరం మండలం ఆర్ వెంకంపేట గ్రామానికి చెందిన ఎం.రామ్, దివ్యాంగుడినై యున్ననని నాకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. కొమరాడ మండలం కుంతేసు గ్రామానికి చెందిన బి.గోపీచంద్ రేషన్ కార్డ్ మంజూరు చేయాలని కోరారు. వీరఘట్టం మండలం వీరఘట్టం గ్రామానికి చెందిన వి.శోభారాణి వితంతు పింఛను మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం పట్నంలో పందులు బెడద ఉందని రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని ఎం.రమేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.జగన్నాథ రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వరరావు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్‌కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మరో కోటీ 50లక్షలను జమచేసిన ధాత్రి రియల్ ఎస్టేట్ సంస్థ

విశాలాంధ్ర-సీతానగరం: ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగార భూములను ఆర్ఆర్ యాక్టు ద్వారా వేలంపాట పాడిన ధాత్రి రియల్ ఎస్టేట్ సంస్థ సోమవారంనాడు మరో కోటి50లక్షల రూపాయలను తహ శీల్దార్, ఏసిసి ఉమ్మడిఖాతాలో జమ చేశారు. వారు చెల్లింపుచేయాల్సిన 20కోట్ల 5లక్షల రూపాయలకుగాను ఇంతవరకు రూ.19కోట్లు చెల్లింపు చేశామని సంస్థ ప్రతినిధి పోలవెంకట రమణ (తాతబాబు) తెలిపారు. మిగిలిన కోటిరూపాయలను మంగళవారం జమచేస్తామని తెలిపారు. కర్మాగారపరిధిలో ఎన్‌సిఎస్ యాజమాన్యం గతంలో 16.65 కోట్ల రూపాయలు బకాయిలు ఉండగా ఎన్‌సిఎస్ భూముల వేలం పాట జరిగిన సంగతి తెలిసిందే. వీటి అమ్మకంద్వారా వచ్చినడబ్బులలో ఇంతవరకు దూ.12.75కోట్లు చెల్లించగా, 11వందలమంది చెరకు రైతులకు చెల్లింపుచేయాల్సిన మిగులు బకాయిలు 3కోట్ల 87లక్షల రూపాయలు చెల్లింపుకు కలక్టర్ ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపామని చెప్పారు.అక్కడనుండి ఆమోద ఉత్తర్వులు వచ్చిన క్షణంలోనే చెల్లింపులకు సంబంధించి ప్రక్రియ నిర్వహిస్తామని చెప్పారు. దీనికి సంబంధించి అన్నిఏర్పాట్లు కూడా పూర్తిచేయడం జరిగిందని కూడా ఆయన తెలిపారు. ఇదిలాఉండగా వేలంపాటలో పాడిన భూములను డబ్బులు పూర్తిగా చెల్లింపు చేసాకా రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయనున్నారని తెలుస్తోంది. ఈవారంరోజుల్లోనే ఈప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని సమాచారం. ఏదిఏమైనా రైతులు, రైతు సంఘాలు, వివిధరాజకీయపార్టీల పోరాటాలు,నిరసనలు,ఆందోళనలు, ధర్నాలు ఫలితంగా ఈచెరకు బకాయిలు రైతులకు అందాయని స్పష్టంగా చెప్పవచ్చు.

ముగ్గురు ఐఏఎస్ ల ఆద్వర్యంలో మన్యం జిల్లాకేంద్రంలో గ్రీవెన్స్, స్పందన ప్లస్ నిర్వహణ



విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో ముగ్గురు ఐఎఎస్ అధికారులు ఆద్వ ర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రీవెన్స్, స్పందన ప్లస్ కార్యక్రమాలను జిల్లాఅధికారులందరి సమక్షంలో ప్రతీసోమవారం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు. జిల్లా ఆవిర్భావం నుంచి నిరాటంకంగా గ్రీవెన్స్, స్పందన ప్లస్ కార్యక్రమాలకు జిల్లాలోని నాలుగు నియోజక వర్గంలోని పిర్యాదు దారులు విచ్చేసి సమస్యల్ని తెలియ జేస్తున్నారు. వారి పిర్యాదులను ఆన్లైన్ చేస్తూ త్వరితగతిన పరిష్కారం చేయదానికి తగుచర్యలు తీసుకుంటున్నారు. దీంతో పాటు టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ప్రగతిని, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి మండల, గ్రామ సచివాలయంలలో మౌళికసదుపాయాలు కల్పన,నిర్మాణాలు వేగవంతం చేయడం,అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షణ చేస్తున్నారు. దీంతోపాటు గ్రామ సచివాలయాల సందర్శనకు కూడా ప్రాధాన్యత నిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆనంద్, ఐటీడీఏ పీవో విష్ణు చరణ్ తో పాటు జిల్లా అధికారులు మొత్తం పాల్గొని 90గ్రీవెన్స్ దరఖాస్తులు స్వీకరించారు. ఎక్కువమంది సదరం ధృవీకరణ పత్రాలలో వికలాంగశాతం పెంచాలని, టెంపరరీ సర్టిఫికేట్లు రద్దు చేయాలని, పింఛన్లు మంజూరుచేయాలని, భూమి సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ వినతులు అందజేస్తున్నారు.

పెదబోగిలి చెత్త సంపద కేంద్రాన్ని సందర్శన చేసిన ఎంపిడిఓ, ఈఓపిఆర్డిలు

విశాలాంధ్ర -సీతా నగరం: మండల కేంద్రము లోని పెదభోగిలి చెత్త సంపద కేంద్రాన్ని ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి వర్మలు సోమవారం పరిశీలించారు. ఇక్కడ తయారు చేస్తున్న వర్మీ కంపోస్టును అమ్మకంజరిపి పంచాయతీ ఆదాయానికి తోడ్పడుటకు క్లాప్ మిత్రాలకు జీతభత్యాలు ఇచ్చేందుకు కూడా ఉపయోగపడే విధంగా మార్కెట్ లింకేజీ ఏర్పాటు చేసుకొనుటకు సూచనలు చేసారు.అలాగే షెడ్ లో వున్న సాంకేతిక పరికరాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, షెడ్ చుట్టుప్రక్కల వున్న ఖాళీ స్థలంను కూడా వినియోగంలోకి తీసుకుని రావాలని సూచనలు జారీచేశారు. పంచాయతీ ఈవో వెంకట్రావు, క్లాప్ మిత్రలు హాజరయ్యారు.

25 కిలోల గంజాయితో పట్టివేత

సీఐ ధనుంజయరావు

విశాలాంధ్ర-పాచిపెంట : గంజాయి అక్రమ రవాణా మూలాలను కూకటి వేళ్ళతో పెకలిస్తామని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని, సరిహద్దు చెక్పోస్టులో రౌండ్ ది క్లాక్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచుతామని, సులువైన సంపాదన కోసం అక్రమ మార్గాన్ని ఎంచుకొని యువత భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ధనుంజయ రావు అన్నారు. సోమవారం నాడు ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ ఎం వి రమణ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఒడిస్సా ధమన్ జోడి నుంచి విశాఖకు ఒడిస్సా బస్సులో వెళ్తున్న చందన కుమార్ రౌత్(22)బ్యాగ్ లో సుమారు 25 కిలోలు గంజాయి పట్టుబడిందని తెలిపారు. పాచిపెంట మండలం పి కోనవలస చెక్పోస్ట్ వద్ద పోలీ సు బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీలు చేపట్టామని తెలిపారు. పట్టు బడిన అతడు మతాళి పుట్ గ్రామవాసి అన్నారు. అతడు విశాఖలో ఒక వ్యక్తి ద్వారా వాళ్ళ సరుకు అందించమని చెప్పిన దగ్గర ఈ గంజాయిని అందిస్తు న్నామని అతడి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేసుకున్నారు. గంజాయితో పట్టుబడిన వ్యక్తులకు సాధారణంగా బెయిల్ రాదని ఆయన తెలిపారు. మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత పాచి పెంట పోలీస్ స్టేషన్ పరిధిలో6 గంజాయి కేసులు నమోదు చేశామని,277 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.13 మంది వ్యక్తులను అరెస్టు చేశామని తెలిపారు. పాచిపెంట ఎస్సై ఎంవి రమణ చురుకుగా పనిచేస్తూ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ జిల్లా అధికారుల మన్ననలను పొందారని సాలూరు సి ఐ కొనియాడారు.

ఎన్‌సిఎస్ లో ఆకాశ దీపం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగార ప్రాంగణంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం నెల రోజుల పాటు ఆకాశ దీపం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు డివి శ్రీనివాసా చార్యులు, వి పవన్‌కుమార్, సాయిగణేష్ లు తెలిపారు. సోమవారం కార్తీక మాసంలో అత్యంత విశిష్టత కలిగిన కార్తీకపౌర్ణమి పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన ఆకాశ దీపంను వెలిగించగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో సోమవారం కార్తీక పౌర్ణమి కావడంతో అన్ని ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి.సాయంత్రం అన్ని గ్రామాల్లో వారి ఇలవేల్పు దేవుడుకి పూజలు నిర్వహించారు.

చిన్నతిరుపతి అభివృద్ధికై నిధుల విడుదలకు వినతి

విశాలాంధ్ర-బెలగాం: తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి కోసం ప్రసాద్ పథకం కింద 89.66 కోట్లు మంజూరుకై టూరిజం డెవలప్‌మెంట్ స్టేండింగ్ కమిటీ ఛైర్మన్ కి, కేంద్ర టూరిజం శాఖామంత్రి సిఫార్సు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తోటపల్లి దేవాలయాల అభివృద్ధి సేవా ట్రస్ట్ సభ్యులు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతిరుపతిగా ప్రాముఖ్యత గల తోటపల్లి నేడు అనేక కారణాలవలన వెలవెల పోతుందని, గతంలో నిర్మించిన గుడులు, భవనాలు శిధిలావస్థకు చేరుకోవడం వలన సౌకర్యాలు లేక యాత్రీకుల రద్దీ తగ్గిపోయిందని, అలాగే పేదలు, మధ్యతరగతి ప్రజలు ఈ దేవాలయ ప్రాంగణంలో వివాహాలు జరిపించుకోవడానికి సుదూర ప్రాంతాలనుండి ఇక్కడకు వచ్చేవారని, అయితే సరైన వసతి గృహాలు, కళ్యాణ మండపాలు, వంటగదులు, భోజానాల గదులు లేకపోవడం వలన పెళ్ళిళ్లు కూడా జరుపుకోవడం తగ్గిపోయిందన్నారు. చిన్నతిరుపతిగా పేరు పడ్డ తోటపల్లి దేవాలయం పునర్వైభవానికి తోటపల్లి దేవాలయ అభివృద్ధి సేవాట్రస్ట్ ను సమీప గ్రామాలు, పట్టణాలలో వున్న దైవ సేవకులతో ఒక ప్రైవేటు కమిటీని ఏర్పాటు చేసుకున్నామమని, ఇక్కడ అవసరాలను గుర్తించి రు. 89.66 కోట్ల విలువగల ప్రతిపాదిత పనులను కేంద్రటూరిజం శాఖామాత్యులు కిషన్ రెడ్డికి, కేంద్ర టూరిజం స్టేండింగ్ కమిటీ ఛైర్మన్ విజయసాయిరెడ్డికి చెప్పి కేంద్ర టూరిజం మంత్రిత్వశాఖ ద్వారా నేషనల్ మిషన్ ఆన్ ఫిలిగ్రిమేజ్ రిజువనేషన్ అండ్ స్పిరిట్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్ (ప్రసాద్) పథకం కింద తోటపల్లి దేవాలయానికి నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా కోరుతున్నామన్నారు. ఈ నెల నవంబర్ 12వ తేదీన ప్రధానమంత్రి విశాఖపట్నం వస్తున్న సందర్భంగా ఈ ప్రతిపాదనలు ప్రధానమంత్రి దృష్టిలో కూడా పెట్టవలసినదిగా కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డొల్లు పారినాయుడు, పసుమర్తి వెంకట ప్రసాద్ (బుజ్జి), పెంటపాటి కిరణ్, గౌర్లి అప్పలరాజు, సంకా శ్రీరాంమూర్తి, ద్వారపురెడ్డి ధనుంజయనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం: కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహం ప్రక్కన, జనవరి 3న సావిత్రీభాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రకటించారు. విగ్రహం ఏర్పాటు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగట్ల మీడియాతో మాట్లాడుతూ, దశలవారీగా పట్టణంలోని అన్ని జంక్షన్లనూ అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలెక్టరేట్ వద్ద జ్యోతిభా పూలే విగ్రహం ఉన్న ప్రాంతాన్ని పూలే జంక్షన్‌గా, బాలాజీ జంక్షన్‌కు అంబేద్కర్ జంక్షన్‌గా నామకరణం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా, వారి త్యాగాలను ప్రజలు నిరంతరం స్మరించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. పూలే జంక్షన్‌ను కూడా సుందరంగా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇప్పటికే నగరంలో చాలా కూడళ్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించేందుకు రూ.200 కనక్షన్లను, రూ.6,000 కొళాయి కనక్షన్లను కూడా మంజూరు చేస్తున్నామని చెప్పారు. తమ ప్రాంతంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే, స్థానిక నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోలగట్ల సూచించారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, సుంకరి నారాయణస్వామి, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వివిఎస్ ప్రసాద్, దూబే, ధమ్ము, పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

శివాలయంలో ఎంపీపీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుర్ల: కార్తీక్ పౌర్ణమి సందర్భంగా ఎంపీపీ పొట్నూరు ప్రమీల సోమవారం గుర్ల గ్రామంలో ఉన్న శివాలయంలో శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి వారికి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు , స్వామివారికి పంచమృతం అభిషేకం, కుంకుమార్చన, పూజలను అర్చకులు జరిపించారు ఈ కార్యక్రమంలో గుర్ల వైసిపి నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలో గల శివాలయాల్లో శివనామ స్మరణతో శివాలయాలు మార్మోగాయి. కార్తీక మాసం రెండవ సోమవారం తో పాటు కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. ఓం నమశ్శివాయ, హర హర మహా శంభో అంటూ మార్మోగించారు. భక్తులు ఆలయాల్లో శివలింగాలకు క్షీరాభిషేకం పంచామృతాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు చేశారు రామలింగేశ్వర ఆలయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం తగు ఏర్పాట్లుచేశారు

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-బొండపల్లి : మండలంలోని శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. కార్తిక మాసం రెండో సోమవారం కావడంతో ఉదయం నుండి భక్తులు బారులు తీరారు. శివనామ స్వరంతో శివుని దర్శించుకొని తమ కోరికలు తీర్చమని ప్రాధేయపడ్డారు. బొండపల్లి మరియు పెద్ద పేటలో గల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయం ఎం కొత్తవలస, నిలివాడ, గొట్లాం, దేవుపల్లి లో శివాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. గెద్ద పేట బండపల్లి లో గల మాధవ లింగేశ్వర దేవాలయాన్ని ఎంపీపీ చల్లమనాయుడు నెట్టి ముకుంద రాపాక మోహన్ రావు తదితరులు శివుని దర్శించుకున్నారు. ఈ మేరకు బొండపల్లిలో గెద్ద పేట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయాల వద్ద బొండపల్లి కి చెందిన పోడిపి రెడ్డి రామచంద్రమ్మ కుటుంబ సభ్యులు సుమారు 3000 మందికి అన్న ప్రసాద వితరణ గావించారు.

అర్జీలు ఇచ్చిన వారి సమస్య పరిష్కరించాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-గంట్యాడ : గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో గుర్తించిన సమస్యలు ప్రజల నుంచి అందిన అర్జీలకు పరిష్కారం చూపాలని పంచాయతీ సెక్రటరీలకు ఎంపీపీ హైమావతి సూచించారు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారము సెక్రటరీలతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ సచివాలయాల వారిగా ఎన్ని అర్జీలు వచ్చాయి ఎన్ని పరిష్కరించారు అడిగి తెలుసుకున్నారు ఇంకా పరిష్కారం కానివి ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని చెప్పారు గ్రామాలలో అర్జీలు ఇచ్చిన వారికి తప్పనిసరిగా సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉందని సెక్రటరీలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ ఇన్చార్జ్ ఎంపీడీవో బానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టాలి : వైద్యులు గోపాలకృష్ణ

విశాలాంధ్ర-కొత్తవలస: మానవాళిని పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధిని సమాజం నుండి తరిమికొట్టాలని వియ్యంపేట ప్రాధమిక వైద్య అధికారి గోపాలకృష్ణ తెలిపారు. జాతీయ కాన్సర్ అవగాహన రోజు సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ టి.జయశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కాన్సర్స్ పై అవగాహన కల్పించి, భారీ ర్యాలీ నిర్వహించారు. సమాజంలో అధిక రక్త పోటు, మధుమేహం, రొమ్ము, సర్వికల్, ప్రేగు, చర్మ కాన్సర్ విస్తారుస్తున్నాయని, వీటిని ముందుగా గ్రహిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడు కోవచ్చని అన్నారు. మద్య పానం, ధూమపానం, గుట్కా, ఖైనీ, వంటివి సేవించడం, ఆహారపుఅలవాట్లు, జీవనశైలి లో మార్పులు వలన కాన్సర్ వ్యాధి సోకుతుం దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బాలికలు ఋతు క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం, శారీరక వ్యాయామం చేస్తే వ్యాధులకు గురికాకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఈ.ఓ.లు గోవింద రాజులు, తిరుపతి రావు, హెచ్.వి. పద్మావతి, హెచ్.ఎస్. రాము, హెచ్.ఎ. సత్యారావు, ఈశ్వర రావు, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.34లక్షల వ్యయంతో ఇంటింటికీ కొళాయిలు

విశాలాంధ్ర-డెంకాద: డేంకాడ మండలం మోపాడ గ్రామంలో సుమారు రూ 34 లక్షల వ్యయంతో ఇంటింటా కొళాయి కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి. పిన్నింటి తమ్మినాయుడు, బడ్డుకొండ రమేష్ వైస్ సర్పంచ్ బంటుపల్లి సత్యం నాయుడు , మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి స్వసంవేద్యానంద మహరాజ్ ద్వారా ప్రేరణాత్మక చర్చ

విశాలాంధ్ర-డెంకాద: మండలంలోని చింతలవలస వద్దనున్న ఎం.వి.జీ.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విజయనగరం 2022-23 విద్యా సంవత్సరానికి చెందిన బీ.టెక్ విద్యార్థులను ఘనంగా స్వాగతించింది. వారి కోసం ఈ సోమవారం నుంచి వారం రోజుల పాటు విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ప్లాన్ చేశారు. దీని కోసం, మొదటి సంవత్సరం విద్యార్థులందరికీ వాల్యూ ఎడ్యుకేషన్ - స్ఫూర్తిదాయకమైన డెలివరెన్స్‌పై ప్రేరణాత్మక ప్రసంగం నిర్వహించారు. స్వామి స్వసంవేద్యానంద మహరాజ్, కార్యదర్శి, రామ కృష్ణ మిషన్, విశాఖపట్నంబీ శ్రీ డి.వి.ఎస్.రాజు, ఫౌండర్, మినర్వా విద్యాసంస్థల, విశాఖపట్నం ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎస్. మోహన్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు మానవ మేధో శక్తిని సద్వినియోగం చేసుకునేందుకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విశ్వం ఒక ప్రయోగశాల అని, జీవితం ఒక ప్రయోగం అని స్వామి స్వసంవేద్యానంద మహరాజ్ అభిప్రాయపడ్డారు. వృత్తిపరమైన అవసరాలు మరియు సామాజిక రంగాల అవసరాలను తీర్చడానికి విద్యార్థులు శక్తులను ఉపయోగించుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. అతను విలువ విద్య - స్ఫూర్తిదాయకమైన విముక్తిబీ మానవ విలువలుబీ ఆధ్యాత్మిక విలువలు మరియు విద్యబీ తల్లి మరియు ప్రకృతి పట్ల ప్రేమ మరియు ఆప్యాయతపై విద్యార్థులను ప్రేరేపించారు. డి.వి.ఎస్.రాజు విద్యార్థులను చైతన్యపరిచి నూతన యుగాన్ని సృష్టించడమే విద్యార్థుల లక్ష్యం కావాలని, తోటి జీవులను అధ్యయనం చేయడం వల్ల వ్యక్తులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవచ్చని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా దా డి.వి. రఘు వంశీ, ఇండక్షన్ ప్రోగ్రామ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్, స్వేచ్ఛ వాలంటీర్లు మరియు మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులందరూ హాజరయ్యారు.

మంచానికే పరిమితమైన వారి ఇంటికి వెళ్లి వైద్య సేవలు

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: మండలంలోని బాల గోడబ గ్రామంలో సోమవారం ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ పి.హెచ్.సి. వైద్యధికారి శ్రీకాంత్, ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో కుటుంబ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి పలువురుకు వైద్య పరీక్షలు తగు సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ మంచానికే పరమితమైన వారికి ఇంటికి వెళ్ళి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అంగన్వాడి పిల్లలుకి అంగన్వాడీ కేంద్రాలు కి వెళ్ళి వారి ఆరోగ్యం తెలుసుకొని వారికి వైద్యం అందజేయడం జరుగతుందన్నారు. అదే విధంగా గర్భిణీలు, బాలి%శీ%తలు, వయో వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు అందరికి ఆ గ్రామంలో వైద్య పరీక్షలు చేసి, నెలకు సరిపడే మందులు ఇచ్చి తగు జాగ్రతలు తీసుకోవాలి అని సూచించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ వైద్య సేవలు వినియెగి%శీ%చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, సంతోష్, సర్పంచ్ పొలమ్మ (పండు), శ్రీధర్, రామలక్ష్మి, జగదీశ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కాలం రాజుపేట గ్రామంలో క్షేత్ర సహాయ కు రాలుగా నియమితులైన మిత్తి రెడ్డి ఆదిలక్ష్మిని సోమవారం శాసనసభ్యులు అప్పల నరసయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, ఎంపీటీసీ గేదెల జగదీష్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావు వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కర్రి నానాజీ, పల్లి సంజీవరావు, ఉపాధి హామీ ఎపిఓ సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

సంతృప్తి వ్యక్తంచేసిన సర్పంచ్

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సింగరాయి గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆ గ్రామ సర్పంచ్ నీరుజోగి వెంకటరావు సోమవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు రెగ్యులర్ ఆరోగ్య పరిశీలనలో భాగంగా ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు విద్య ఆరోగ్యం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మధ్యాహ్న భోజనం పథకంను నాణ్యతతో అందించి విద్యార్థుల ఆరోగ్యం విద్యకు దోహదపడే విధంగా పథకం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి ఎం ఎల్ హెచ్ పీ అయ్యప్పస్వామి వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ ఫిరోజ్ పాఠశాల హెచ్ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ స్కూల్‌ను తనిఖీచేసిన ఎంఈఓ త్రినాధ్

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో సోమ వారం లింగాపురం గ్రామం ఎమ్పీపీ స్కూల్‌ను ఎంఈఓ జే.తిర్నాధ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వాతావరణంను, విద్యార్థుల చదువు తీరును, విద్యార్థుల ఎటెండెన్స్ ను పరిశీలించారు. మరుగుదొడ్ల ను మరియు మధ్యాహ్న భోజన విధానాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

అయ్యప్ప పీఠంనకు కర్రోతు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-భోగాపురం : అయ్యప్ప స్వామి పీఠం నకు రాష్ట్ర టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు 30 వేలు ఆర్థిక సాయం అందించారు. డెంకాడ మండలం డి.తాళ్ళవలస గ్రామంలోని నిర్మాణం అవుతున్న అయ్యప్ప స్వామి పీఠం కొరకు బంగార్రాజు ఆ పీఠం స్వామిలకు ముప్పై వేలు రూపాయలువిరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.తాళ్ళవలస అయ్యప్ప పీఠం గురుస్వామి అట్టాడ నారాయణ,అట్టాడ శ్రీను ,కర్రోతు సన్యాసినాయుడు, పాండ్రకి గౌరీనాయుడు, అట్టాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి అయ్యన్నకు కిమిడి పరామర్శ

విశాలాంధ్ర-చీపురుపల్లి : వైకాపా ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు అరెస్ట్ కాబడిన ఉత్తరాంధ్ర బి.సి.నేత మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుదుని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున, చీపురుపల్లి మండలం మాజీ ఎంపీపీ, చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు, రాష్ట్ర బిసి సెల్ కార్యానిర్వాహిక కార్యదర్శి వెన్ని సన్యాసి నాయుడు, విజయనగరం జిల్లా తెలుగు రైతు సంఘ అధ్యక్షులు పైల బలరాం, మెరకముడిదాం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసి నాయుడు, గరివిడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సారేపాక సురేష్ బాబు, నాలుగు మండలాల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి సమయానికి రక్తాన్ని అందించాలన్న లక్ష్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ ఝాన్సీ లక్ష్మిబాయి జన్మదినోత్సవ సందర్భంగా పట్టణంలో తోట పాలెం వద్ద ఉన్న శ్రీ చైతన్య కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు తెలిపారు. రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాల నుండి ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్‌బాబు తెలియజేశారు. వీరందరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు. రానున్నకాలంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయుడు పాఠశాల డీన్లు సాయి కిషోర్, సత్యనారాయణ, అప్పలనాయుడు, అవనాపు విక్రం తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించండి

జిల్లా సమన్వయ అధికారి రామకృష్ణ

విశాలాంధ్ర-గరివిడి: నేడు అంతరిక్ష యానంలోకి అడుగుపెట్టగల సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ ఇంకను బాల్య వివాహాలు, రక్తహీనత వంటి సామాజిక రుగ్మతలు వెంటాడుతున్నాయని సామాజిక పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ (ఎస్బిసిసి) జిల్లా సమన్వయ అధికారి బి. రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం గరివిడి మండలంలోని శ్రీరాంనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహల నిర్మూలన, రక్తహీనత, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా బాల్య వివాహాలు, రక్తహీనత వంటి అంశాలపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ రెండు సామాజిక రుగ్మతలు అభివృద్ధికి అవరోధలుగా మారాయన్నారు. అంతేగాకుండా రాష్ట్రంలో బాల్యంలోనే గర్భందాల్చిన వారిలో 59 శాతం మంది మహిళలు కేవలం రక్తహీనతతో మరణిస్తాన్నారని వివరించారు. అలాంటి మరణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలంటే బాల్యవి వాహాలను నిర్మూలిం చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే మీరు టోల్ ఫ్రీ నంబరు 112 డయల్ చేయాలన్నారు. లేదా మీ ప్రిన్సిపల్, అంగన్వాడీ టీచర్, సచివాలయ సిబ్బంది, మహిళా శిశు అభివృద్ధి సంక్షేమశాఖ సిబ్బంది, తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా బాల్య వివాహాలను అరికట్టడానికి అవకాశం ఉందన్నారు. జంక్ ఫుడ్ గురించి మాట్లాడుతూ పానీపూరి, పిజ్జా, బర్గర్ వంటిలో టేస్టింగ్ సాల్ట్ పదార్థం వాడుతున్నారని దానివల్ల కాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అందువల్లనే చైనా, జపాన్ దేశాలు టేస్టింగ్ సాల్ట్ ను నిషేధించాయని వివరించారు. భోజనం చేసేటపుడు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రవిశంకర్రావు, టి.రామకృష్ణ, జి.అప్పారావు, శశిభూషణ్, ఆర్. శంకరరావు, మహిళా సంరక్షణ కార్యదర్శి బి.గౌరీ, ఎఎన్ఎం శ్యామల, శైలజ , పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విచారణ అంతా వన్‌సైడే..

ఎఆర్‌పేట సొసైటీ అవకతవకలపై డిసిసిబి, అప్కాబ్ అధికారుల విచారణ

పొరపాటు జరిగిందన్న అధికారులు.. సరిదిద్దుతామని వివరణ

విశాలాంధ్ర-జామి: అనుకున్నంతా అయింది.. తల్లి తన పిల్లలను తప్పు చేసినా కాపాడుకుంటుందన్న చందాన డిసిసిబి అధికారులు సొసైటీలో నిభంధనలకు వ్యతిరేకంగా పనిచేసిన ఉద్యోగిని కాపాడేందుకు తగిన విదంగా విచారణ చేసారు. వచ్చిన ఆరోపణలపై చేసిన విచారణ అంతా వన్‌సైడే అన్నట్లుగానే నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా జామి మండలంలోని అన్నంరాజుపేట పిఎసిఎస్‌లో రైతులకు ఇచ్చిన రుణాల వసూళ్ళలో ఉద్యోగి చేతివాటం ప్రదర్శించాడని రైతులు కొంతమంది డిసిసిబి సిఇవోకు నేరుగా ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు సమయంలో వారికిచ్చిన రశీదులను పరిశీలించిన సిఇవో తప్పు జరిగిందని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందని ఆదేశించారు. ఈమేరకు సోమవారం ఎఆర్‌పేట సొసైటీలో డిసిసిబి డిజిఎం సిహెచ్. ఉమామహేశ్వరరావు, అప్కాబ్ డిజిఎం ఎస్ఎం, రాజు, ఎస్‌కోట బ్రాంచ్ మేనేజర్ ప్రీతి మానసలు విచారణ చేపట్టారు. దాదాపు 6ఏమందికి పైగా రైతులు హాజరై తమ ఫిర్యాదును అందించారు. విచారణ సమయంలో సొసైటీ కార్యదర్శి వి. రమేష్ రైతులనుంచి రుణాల వసూళ్ళ పేరుతో తీసుకున్న నగదును సకాలంలో సంస్థకు చెల్లించలేదని గుర్తించారు. అలాగే సొసైటీ చైర్మన్ అనుమతి లేకుండా 6 నెలలుగా రైతులనుంచి వసూలు చేసిన నగదును వేతనా లుగా తీసుకున్నట్లుగా అప్కాబ్ డిజిఎం గుర్తించి ఆగ్రహించారు. రైతుల ఫిర్యాదు మేరకు తాము రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి తప్పు జరిగితే తగిన విదంగా చర్యలు తీసుకుంటామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. ఈవిచారణ సమయంలో స్థానిక పెద్దలు ముకుంద శ్రీను, ఫణిరాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగిని విచారణ చేస్తున్న అధికారులు

కలెక్టరేట్‌కు తరలిన రైతులు..

సొసైటీకి చెందిన రైతులు తమ సమస్యను డిసిసిబి అధికారులు పరిష్కరిస్తారనే నమ్మకం లేకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళేందుకు సిద్ధమయ్యారు. సోమవారం సాయంత్రం పలువురు రైతులు తమ ఫిర్యాదు కాఫీని తీసుకుని జిల్ల కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని, అవినీతికి పాల్పడిన ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

గిరిజనులకు ఇచ్చిన డీపట్టాలను ఆన్లైన్ చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గిరిజనులకు ఇచ్చిన డి పట్టాలను ఆన్లైన్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే రామ స్వామి అన్నారు స్వామివారి ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన డి పట్టాలు ఆన్లైన్ చేసి పెండింగ్‌లో ఉన్న పట్టాలు ఇవ్వాలి. మంగళవారం పార్వతిపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ మండలంలో గిరిజనులకు ఇచ్చిన డి పట్టాలు ఆన్లైన్ చేసి పెండింగ్ లో ఉన్న పట్టాలు ఇవ్వాలని ఆన్లైన్ యాలని పెండింగ్ పట్టలు ఇవ్వాలని పలుమార్లు వినతిచ్చిన పరిష్కారం కాలేదన్నారు గతంలో వారం రోజుల్లో ఆన్లైన్ చేస్తామని పెండింగ్ పట్టాలు ఇస్తామని పార్వతిపురం తాసిల్దార్ హామీ ఇచ్చారన్నారు. అయినప్పటికీ ఈరోజుకు ఆ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. కావున ఈ నెల 8న పార్వతిపురం రెవెన్యూ స్థాసిల్దారు కార్యాలయం వద్ద మండలంలో ఉన్న గిరిజనులు అందరూ కలిసి తమ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు ఎప్పుడైతే పరిష్కారం చేస్తారో అప్పటివరకు తాసిల్దారు కార్యాలయం వద్దనే ఉంటామని కమిటీ సభ్యులు అన్నారు నవంబర్ 8వ తేదీన, తహసిల్దార్ కార్యాలయం వద్ద ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అక్కడే ఉండి ధర్నా చేయడం జరుగుతుంది. కావున ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరై, జయప్రదం చేయాలని కోరారు.

చెరుకు కొనుగోళ్లలో దళారుల దోపిడీ నిరోధించాలి : జనసేన

విశాలాంధ్ర-పార్వతీపురం: చెరకు కొనుగోళ్లలో దళారుల దోపిడీ నిరోధించాలని, రైతులకు చెరకు బకాయిలు 3కోట్ల 87లక్షలు సత్వరమే చెల్లించి ఆదుకోవాలని జనసేన నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ నిషాంత్ కుమార్ కు వారంతా కలిసి వినతపత్రం అందజేసారు. చెరకుమద్దతుధరను తక్షణమే ప్రకటించాలని, ఎస్ సి ఎస్ పరిసులో గతంలో ఉండే అన్ని తూనిక కేంద్రాల ద్వారా చెరుకు కొనుగోలు చేయాలని కోరారు. సకాలంలో కటింగా ఆర్డరులు ఇచ్చి, లారీలు పంపించాలని కోరారు. ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రైతులు చెరుకు కొనుగోళ్లలో దళారుల దోపిడి లేకుండా చర్యలు చేపట్టాలని, సంకిలి చెరకు అధికారులు నేరుగా రైతుల నుంచి చెరకు కోనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు . టన్నుకు మద్దతు ధర 3500రూపాయలు చెల్లింపు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతఐదేళ్లుగా చెరకు కొనుగోలులో దళారుల హవా పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని, అటువంటి దళారులను దూరంచేసి నేరుగా బీమసింగి సహకార చక్కెర కర్మాగార తరహాలో ఇక్కడకూడా చెరకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆవేదనను కలెక్టర్ అర్థం చేసుకున్నారని, ఈఏడాది చెరకు రైతులకు తగున్యాయం చేస్తానని, దళారుల ప్రమేయం లేకుండా కోనుగోలు కేంద్రాల ద్వారా చెరకు కోనుగోలు చేస్తానని,తక్షణమే గతంలో రైతులకు చెల్లింపు చేయాల్సిన చెరకుబకాయిలు చెల్లింపు చేస్తానని హామీఇచ్చారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్ సిరిపురపు గౌరీ శంకర్, మండల శరత్ బాబు, రాగోలు రాంబాబు, ఎస్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటింటి కి ప్రభుత్వ పరిపాలన : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రభుత్వ పరిపాలనను ప్రతి ఇంటి గడపవద్దకు తీసుకువచ్చిన ప్రజా నాయకుడు ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమ వారం మండలంలోని దిబ్బగుడి వలస గ్రామంలో 3వ రోజు ఎమ్మెల్యే శంబంగి పర్యటించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరెడ్డి ప్రజలకు గుర్తిండిపోయేలా ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథ కాలు చేపట్టారన్నారు. ఆయన బాటలోనే వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పయనిస్తూ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు,జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,వైస్ ఎంపీపీ అరసాడ శంకరావు, సర్పంచ్ చింతల రామారావు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, ఎంపీడీఓ అల్లు భాస్కరరావు,చింతల నీరజ,వైసీపీ నాయకులు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సీతం లో ఏన్ ఓవర్వ్యూ ఆఫ్ ఫెయిల్యూర్స్ ఆఫ్ బ్రిడ్జెస్ సెమినార్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ఇటీవలి బ్రిడ్జ్ వైఫల్యాల గురించి యువ ఇంజనీర్లకు అవగాహన కల్పించేందుకు సీతం క్యాంపస్‌లో సోమవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యం లో "ఏన్ ఓవర్వ్యూ ఆఫ్ ఫెయిల్యూర్స్ ఆఫ్ బ్రిడ్జెస్" (వంతెనల వైఫల్యాల అవలోకనం) అనే అంశంపై సెమినార్ నిర్వహించబడింది. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, డాక్టర్ బి.సంతోష్‌కుమార్ విచ్చేశారు. ఈ సెమినార్ లో భాగంగా రిసోర్స్ పర్సన్ డా. బి.సంతోష్‌కుమార్ మరియు వంతెనలలో వైఫల్యానికి సాధారణ కారణాలు, సస్పెన్షన్ బ్రిడ్జిల నిర్మాణంలో పరిగణించబడే వివిధ రకాల లోడ్‌లు మరియు ఇటీవలి గుజరాత్ వంతెన వైఫల్యం లో సంభావ్య కారణాలను చర్చించారు. సీతం సివిల్ విభాగాధిపతి డాక్టర్ జి రవికిషోర్ తన ప్రారంభ వ్యాఖ్యలలో సెమినార్ ఉద్దేశ్యం. భారతదేశంలో వంతెన వైఫల్యాల విశ్లేషణను హైలైట్ చేశారు. వంతెనల నిర్మాణంలో సివిల్ మరియు మెకానికల్ ఇంజినీరింగ్ యొక్క ప్రాముఖ్యతను సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామ్మూర్తి తెలిపారు. సీతం డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణ్ రావు నిర్మాణాల రూపకల్పనలో ఆచరించాల్సిన అంశాలను నేర్చుకోవాలని మరియు వాటి వైఫల్యాలకు గల కారణాలను తెలుసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సెషన్ ముగింపులో రిసోర్స్ పర్సన్ డా. బి. సంతోష్ కుమార్ ని సీతం మేనేజ్‌మెంట్ మరియు అధ్యాపకులు సత్కరించారు. సెమినార్‌కు సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు.

విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించండి

జ్యోతిరావు భా పూలే స్కూల్ తనిఖీ లో ఎంపీపీ హైమావతి

విశాలాంధ్ర-గంట్యాడ: విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని వారికి మంచివిద్యతో పాటు చక్కని పౌష్టికాహారం కూడా అందించాలని నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీపీ పీరు బండి హైమావతి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం నరవ గ్రామంలోని జ్యోతిరావు భా పూలే బీసీ సంక్షేమబాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతులు విద్యాబోధనపై ఆరా తీసారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు ఉపాధ్యాయులంతా సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రిన్సిపల్ పి రమణమ్మనుఅడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య భోజన సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతోపాటు ఎంపీపీ హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్‌కుమార్ కలసిభోజనాలు చేసి రుచిని పరిశీలించారు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే ఉపేక్షించేది లేదని పిల్లలందరూ పేదవారిని వారిని తమ బిడ్డలగ చూసుకోవాలని ఉపాధ్యాయిణి లకు ఎంపీపీ చెప్పారు. తనిఖీలో భాగంగా ఎంపీపీ విద్యార్థులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. ఉపాధ్యాయులు సరిగా బోధన చేస్తున్నారా. భోజనాలు రుచిగా ఉన్నాయా లేదా భయపడకుండా చెప్పండి. తదితర అంశాలపై విద్యార్థులును అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ తో పాటుజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ ఇన్చార్జ్ ఎండిఓ భానోజీ రావు ఎంఈఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

సాయి ట్రస్ట్ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : పేద, మధ్య తరగతి వర్గాలకు సాయి ట్రస్ట్ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు పట్టణానికి చెందిన ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ఏ.శ్రీరామ్ మూర్తి పేర్కొన్నారు. సోమవారం సాయి ఆసుపత్రి లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల గజపతినగరానికి చెందిన వయో శ్రేష్ఠుడు పెద్దింటి అప్పలనాయుడు(89) కు హిప్ జాయింట్ (మక్క వద్ద) విరిగిపోవడంతో విజయవంతంగా ఆయనకు శస్త్రచికిత్స చేసినట్లు చెప్పారు. గతంలో అప్పలనాయుడు విశాఖలోని కార్పొరేట్ ఆసుపత్రిలో సుమారు 3 లక్షల రూపాయలు వెచ్చించి శస్త్ర చికిత్స చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో అయినా మంచానికే పరిమితమైన తర్వాత సాయి ఆస్పత్రి ద్వారా అప్పలనాయుదుకు మక్క జాయింట్ శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసి కేవలం మూడురోజుల్లో నడిచేలా చేసినట్లు డాక్టర్ శ్రీరామ్ మూర్తి తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల మోజులో పడి లక్షల రూపాయలు వృధా చేసుకోవద్దని ఆయన సూచించారు. ఈ వయో శ్రేష్ఠుడు అప్పలనాయుడి కి కేవలం రూ.50 వేలతో విజయవంతంగా ఈ శస్త్ర చికిత్స చేసినట్లు చెప్పారు. పేద, మధ్య తరగతి వారికి సాయి ట్రస్ట్ ద్వారా ఉచితంగా కూడా చికిత్సలు నిర్వహించడం జరుగు తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డా. శ్రీరామ్ మూర్తి కోరారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

రాష్ట్ర టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: స్వగ్రామంలో పుట్టి జాతీయ అంతర్జాతీయ ప్రాంతాల్లోకి వెళ్లి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్ కుమార్ అన్నారు సోమవారంం పార్వతీపురం లోని జనహిత డిగ్రీ కాలేజ్ వేదాంత ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపల్స్ పార్వతీపురం పూర్వపు విద్యాద్దులు బి ఎల్లమ్మ నాయుడు, ఎం.శ్రీరాములు తో కలిసి ఆ కాలేజీ లలో చదువుతున్నటు వంటి విద్యార్థులతో ఆత్మీయ కలయిక వినూత్న కార్యక్రమం అయిన అప్సాపై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమంలో అప్సా ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం పై చైర్మెన్ ప్రసన్న కుమార్ వివరించారు. పార్వతీపురంలో జన్మించి,ఈ ప్రాంతంలో విద్యనభ్యసించి ప్రపంచ దేశాలలో ఉన్నతమైన పదవులలో స్థిరపడిన వారిను, భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నవారిని భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపారాలు డాక్టర్స్ ఇంజనీర్స్ ప్రజాసేవలో అంకితమైనటు వివిధ వర్గాల వారి పెద్దలను అందరినీ సోషల్ మీడియా పార్వతీపురం పూర్వపు విద్యార్థుల వేదిక (అప్సా) గా ఒక చోట చేర్చి ఒకరికి ఒకరు కలిసి వారికున్నటు వంటి సమస్యలు, సమాలోచనలు తెలుపుకొని వాటి సాధన కొరకు అవసరమైన సలహాలు సూచనలు చేసుకొని ఒక సహృద్భావ వాతావరణముతో సంఘటితంగా కలిసి పనిచేసి తద్వారా వారి మరియు తన ప్రాంతాభివృద్ధి సహకరించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేయబడిందన్నారు . అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు కార్యక్రమంనకు అన్ని చోట్ల ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నందున ఓటు వేసేందుకు అర్హత కలిగిన మీ కుటుంబీకులుగానీ, స్నేహితులు గానీ ఎవ్వరైనా ఉంటే తప్పక ఈ కార్యక్రమము వినియోగించు కోవలసిందిగా కోరారు. కార్యక్రమంలో కాలేజెస్ లెక్చరర్స్ ఇతర సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు ప్రజా ప్రతినిధులు కేతిరెడ్డి రాఘవ మాష్టర్, గోర్లి